కట్టా శేఖర్‌రెడ్డికి మాతృవియోగం

జానమ్మ అంత్యక్రియలకు హాజరైన ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, నల్లగొండ జడ్పీ వైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి, కంచర్ల

జానమ్మ(ఫైల్)

- ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శ

మాడ్గులపల్లి, డిసెంబర్ 24 : రాష్ట్ర సమాచార శాఖ మాజీ కమిషనర్, మాడ్గులపల్లి మండలం మర్రిగూడెం గ్రామానికి చెందిన కట్టా శేఖర్‌రెడ్డి మాతృమూర్తి జానమ్మ (95) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. ఆమె భౌతికకాయాన్ని సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం శేఖర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట నల్లగొండ జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నాయకులు పోకల రాజు, యల్దండ లింగారెడ్డి, వెన్న శ్రవణ్, కట్టా సిద్ధార్థ, దర్శనం రాంబాబు, నరేందర్‌రెడ్డి, పుల్లెంల ఏడుకొండలు ఉన్నారు. అలాగే రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శేఖర్‌రెడ్డికి ఫోన్ చేసి పరామర్శించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం

రైతులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, డిసెంబర్ 24 : మాజీ ప్రధాని చరణ్‌సింగ్ జయంతి, జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలో పలువురు రైతులను ఘనంగా సన్మానించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నముఖ అయిన రైతులను గౌరవించుకోవల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందన్నారు. నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ద్వారా వారిని సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం రైతులు కట్టా చంద్రారెడ్డి, సుంకరి శ్రీరామమూర్తి, నామ సత్యనారాయణ ప్రసాద్, సిరికొండ బుచ్చయ్య, రాజేశ్వరి, కొణతం సైదిరెడ్డి, రవీందర్‌రెడ్డి, రావిరాల కోటయ్యను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బట్టు మధు, కాంత్రి, సత్యనారాయణరెడ్డి, రామస్వామి, సత్యనారాయణ, శ్రీనివాస్‌రావ్, యూసుఫ్, సైదులు, కల్పన, వెంకటేశ్వర్లు, మోహన్ చంద్ర పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకలకు చర్చిలు ముస్తాబు

మఠంపల్లి / నడిగూడెం, డిసెంబర్ 24 : క్రిస్మస్ వేడుకలకు జిల్లావ్యాప్తంగా చర్చిలు ముస్తాబయ్యాయి. సూర్యాపేట పట్టణంలోని శుభవార్త దేవాలయం, బాప్టిస్ట్ చర్చి, నిర్మల, సీఎస్ఐ చర్చీలు విద్యుత్ దీపాలతో ముస్తాబయ్యాయి. మఠంపల్లి మండల కేంద్రంలోని రోమన్ క్యాథలిక్ చర్చి శుభవార్త దేవాలయం విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ సందర్భంగా శుభవార్త దేవాలయ చర్చి ఫాదర్ మార్టిన్ పసల మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. సోమవారం దివ్య బలి పూజతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సాయంత్రం గ్రామంలో బాల యేసు నగర సంకీర్తన చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. క్రిస్మస్ వేడుకలకు నడిగూడెం మండలంలోని చర్చీలన్నీ ముస్తాబయ్యాయి.

మఠంపల్లి : విద్యుత్‌కాంతుల్లో వెలిగిపోతున్న శుభవార్త ఆలయం

సూర్యాపేట జిల్లాకేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చి

సూర్యాపేట జిల్లాకేంద్రంలోని నిర్మల మాత చర్చి

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

చిలుకూరు, డిసెంబర్ 24 : మండల కేంద్రంలోని జేజేనగర్ కాలనీలోని బీసీఎం కలువరి వెలుగు చర్చిలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో ఫాస్టర్లు రవికాంత్, అబ్రహం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

చైతన్యంతోనే మోసాలకు చెక్

- హైకోర్టు అడ్వకేట్ అర్జున్

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న హైకోర్టు అడ్వకేట్ అర్జున్

మోత్కూరు, డిసెంబర్ 24 : ప్రజా చైతన్యంతోనే మోసాలకు చెక్ పడుతుందని హైకోర్టు అడ్వకేట్ పర్రెపాటి అర్జున్ అన్నారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం పట్టణంలో డిఫెన్స్ వినియోగదారుల హక్కుల సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు హాజరైన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వ్యాపార, వాణిజ్య, ఇతర అనేక రంగాల్లో ఏదో ఒక రూపంలో జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, అడ్వకేట్ చెరుకుపల్లి గోపాల్, మోత్కూరు డిఫెన్స్ వినియోగదారుల సంఘం అధ్యక్షుడు గుమిడెల్లి పరశురాములు, ఉపాధ్యక్షుడు నాగేశ్వర్, ప్రధాన కార్యదర్శి అన్నం దాస్, మత్స్యగిరి, రాజు, నరేశ్, కృష్ణ, మర్రి కమల్‌నాథ్ పాల్గొన్నారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చిలుకూరు, డిసెంబర్ 24 : చిలుకూరు జడ్పీహెచ్ఎస్ 1990-91 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి సంగతులు గుర్తు చేసుకుని సరదగా గడిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

బొడ్రాయిబజార్, డిసెంబర్ 24 : క్రిస్మస్ పండుగ సందర్భంగా చలసాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత ఎస్పీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు. కార్యక్రమంలో చలసాని ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ చలసాని రాజీవ్, నాయకులు శనగాని రాంబాబు గౌడ్, రెబల్ శ్రీనివాస్, గవ్వ కృష్ణారెడ్డి, జైపాల్‌రెడ్డి, చలసాని ఫౌండేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీఐటీయూ మండల కమిటీ

మోతె, డిసెంబర్ 24 : మండల కేంద్రంలో సీఐటీయూ మండల కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండలాధ్యక్షుడిగా బొమ్మగాని వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా కలగాని ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా నవ్విల నాగరాజు, సలహాదారులుగా జలగం తిరుపయ్య, తుమ్మకొమ్మ అకుల్ వీరయ్య, పరశురాములును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవీచంద్ర పాల్గొన్నారు.

'పబ్లిక్ క్లబ్ కార్యదర్శి పదవి నుంచి తప్పకోవాలి'

బొడ్రాయిబజార్, డిసెంబర్ 24 : పబ్లిక్ ద్వారా ఆరేండ్లలో వచ్చిన ఆదాయానికి లెక్కలు చెప్పి కార్యదర్శి పదవి నుంచి పెద్దిరెడ్డి గణేశ్ తప్పుకోవాలని క్లబ్ సీనియర్ సభ్యులు నూకల సుదర్శన్‌రెడ్డి, ఫరీదుద్దీన్, శనగాని రాంబాబుగౌడ్, అబ్దుల్ రహీం, బైరు శైలేందర్ అన్నారు. ఆదివారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆడిటోరియం కిరాయి రూ.33 లక్షలు ఎక్కడికి పోయాయో చెప్పాలన్నారు. క్లబ్ నిబంధనల ప్రకారం పాలక మండలి కాల పరిమితి ఏడాది మాత్రమే ఉంటుందని, కావున కాల పరిమితి ముగిసినందున తక్షణమే రాజీనామా చేసి ఆదాయ, వ్యయాలను క్లబ్ సభ్యులకు తెలుపాలన్నారు. ప్రస్తుత కమిటీ అక్రమాలపై విచారణ జరుపాలని, నూతన కమిటీని ఎన్నుకోవాలని 120 మంది సభ్యుల సంతకాలతో ఆర్డీఓకు ఇప్పటికే వినతిపత్రం ఇచ్చినట్లు తెలిపారు. సమావేశంలో క్లబ్ సభ్యులు అంజద్ అలీ, ఎల్గూరి చంటిబాబు, పిండిగ విజయ్‌కుమార్, గవ్వ కృష్ణారెడ్డి, కుమ్మరికుంట్ల లింగయ్య, ఖమ్రుద్దీన్, రుద్రంగి రవి, నాగుల వాసు, యలగందుల సాయినేత, కుందమల్ల శేఖర్, రాపర్తి శ్రీనివాస్, ఆలేటి శ్రీనివాస్, సాజిద్, గునగంటి సైదులు, ఎల్గూరి రవి, చికూరి అశోక్, నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

లేబర్ కార్డుదారులకు వైద్య పరీక్షలు

బొడ్రాయిబజార్, డిసెంబర్ 24 : సీఎస్సీ హెల్త్‌కేర్, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ, ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో లేబర్ కార్డు కలిగిన వారికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సీఎస్సీ హెల్త్ కేర్ జిల్లా కో-ఆర్డినేటర్ తారక్ తెలిపారు. ఆదివారం స్థానిక గాంధీ పార్కులో సుమారు 3 వేల మంది లేబర్‌కార్డుదారులకు పరీక్షలు నిర్వహించి మాట్లాడారు. వైద్య శిబిరంలో 53 రకాల సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఫలితాలను వారి సెల్ ఫోన్లకు పంపించడం జరుగుతుందన్నారు. వ్యాధి తీవ్రమైన వారిని ఆస్పత్రికి రెఫర్ చేయనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, రాకేశ్, సిబ్బంది గణేశ్, భరత్, సతీశ్, వినయ్, నవీన్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ సాధనకు ఉద్యమించాలి

- టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

బొడ్రాయిబజార్, డిసెంబర్ 24 : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధించేంత వరకు ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని టీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లేటి లక్ష్మణ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 23వ వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధించడంతో పాటు మాదిగ, మాదిగ ఉప కులాలు ఎదుర్కొంటున్న సమస్యలపై టీ ఎమ్మార్పీఎస్ తిరుగులేని పోరాటం చేస్తుందని తెలిపారు. అనంతరం 23వ వార్డు ఇన్‌చార్జిగా కందుల పవన్‌ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో పిడమర్తి నాగయ్య, బొజ్జ మైసయ్య, జానపాటి శివకుమార్, కనుక ప్రశాంత్, వల్దాస్ మధు, కొండేటి వినయ్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

సేవాలాల్ సంఘం జిల్లా నాయకుడు గుగులోతు కోటేశ్‌నాయక్

నూతనకల్, డిసెంబర్ 24 : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకుని ఫిబ్రవరి 15న ప్రభుత్వం అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేవా సంఘం జిల్లా నాయకుడు గుగులోతు కోటేశ్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సేవాలాల్ జయంతి వేడుకలను గిరిజనులు ప్రతి తండాలో ఘనంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘం నాయకులు లావుడ్య వెంకన్ననాయక్, గుగులోతు వీరానాయక్, వాంకుడోతు శ్రీనూనాయక్, గుగులోతు నర్సింహనాయక్, గుగులోతు లచ్చిరామ్ నాయక్, గగులోతు జానానాయక్, గుగులోతు రవినాయక్ ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

- నేరేడుచర్ల కౌన్సిలర్ జితేందర్‌రెడ్డి

పాలకవీడు, డిసెంబర్ 24 : క్రీడలతోనే మానసిక, శారీరక దృఢత్వం ఏర్పడుతుందని నేరేడుచర్ల కౌన్సిలర్ బైరెడ్డి జితేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు తీగల శేషిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో చేపట్టిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను ఆదివారం వారు ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణతో వారి ప్రతిభ వెలుగులోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు జనార్దన్‌రెడ్డి, సురేశ్, రమేశ్, అన్వేశ్, రాము పాల్గొన్నారు.

చెరువులో దూకి మహిళ ఆత్మహత్యాయత్నం

సూర్యాపేట సిటీ, డిసెంబర్ 24 : చెరువులో దూకి మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువు వద్ద జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన హారిక అనే మహిళ జిల్లా కేంద్రంలోని సద్దుల చెరువులో దూకి ఆత్మహత్యకు ప్రయత్నించగా అక్కడే ఉన్న స్థానికులు గమనించి ఆమెను కాపాడి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేయగా ఆమె నుంచి ఎలాంటి సమాధానం రాకపోవడంతో సఖీ సెంటర్‌కు తరలించారు. మహిళను కాపాడడంలో తెగువ చూపిన పట్టణంలోని జమ్మిగడ్డకు చెందిన గుండారపు నవీన్‌ను పలువురు మెచ్చుకున్నారు.

జిల్లావ్యాప్తంగా భక్తిశ్రద్ధలతో ధనుర్మాస వేడుకలు

మేళ్లచెర్వు, డిసెంబర్ 24 : మండల వ్యాప్తంగా వైష్ణవాలయాల్లో ధనుర్మాస వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు సహస్రనామ పారాయణం, అభిషేకాలు, కుంకుమార్చన పూజలను అర్చకులు శాస్త్రోక్తంగా జరిపించారు. ఉత్సవాల్లో భాగంగా స్థానిక వేంకటేశ్వర స్వామికి సుప్రభాత, పవళింపు సేవ నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు వరప్రసాదాచార్యులు, శ్రీనివాసాచార్యులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : వేంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన పవళింపు సేవలో పాల్గొన్న భక్తులు

గరిడేపల్లి : పానుగోడు వేణుగోపాల స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు

గరిడేపల్లి : మండలంలోని పానుగోడు గ్రామంలో గల రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, కల్మల్‌చెర్వులోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో ఎనిమిదో రోజైన ఆదివారం ధనుర్మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వచ్చి శాస్త్రోక్తంగా పూజలు చేశారు. ఎనిమిదో పాశురం పఠించారు.

గ్రామ గ్రామానికి రాములోరి అక్షింతలు

నాగారం : ఫణిగిరిలో అక్షింతలు తీసుకెళ్తున్న వివిధ గ్రామాల భక్తులు

అర్వపల్లి : అక్షింతలు తీసుకున్న భక్తులు

నాగారం, డిసెంబర్ 24 : అయోధ్య రామ మందిరం నుంచి మండలంలోని ఫణిగిరి గ్రామానికి వచ్చిన రాముల వారి అక్షింతలను గ్రామానికి ఒక కలశం చొప్పున ధర్మ జాగరణ విభాగ్ సంయోజక్ బంటు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం వివిధ గ్రామాల ధర్మ జాగరణ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అక్షింతలను జనవరి 1 వరకు గ్రామంలోని దేవాలయాల్లో భద్రపరిచి నిత్య దీపారాధన చేయాలన్నారు. అనంతరం జనవరి 15లోపు అక్షింతలను గ్రామంలోని ప్రతి ఇంటికి వితరణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ గట్టు నరసింహరావు, ఆర్ఎస్ఎస్ కండ సంయోజక్ ఎల్సోజు అశోక్, ధర్మ జాగరణ సభ్యులు అలివేలు మంగ, బొడ్డు అరుణ, వీర బ్రహ్మచారి, వెంకట్‌రెడ్డి, సోమిరెడ్డి, వెంకటనారాయణ, చంద్రమౌళి, అశోక్, యాదగిరి, రాములు, ఆంజనేయులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను మండలంలోని అన్ని గ్రామాలకు మండల కేంద్రంలోని యోగానంద లక్ష్మీనర్సింహాస్వామి దేవస్థానంలో గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో రాంబాబు, పవన్ ధర్మ జాగరణ సమితి విభాగ్ సంయోజక్ శ్రీనివాస్, బొడ్డు అరుణ, నాగరాజు. యాదగిరి, లింగరాజు, ఏడుకొండలు, జాని, శేఖర్, సందీప్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | తొలుపునూరి : 9182777638

భక్తులకు ఆశీస్సులు అందజేస్తున్న స్వామిజీ

నేడు వాసవీ మాత ఆలయంలో లక్ష పుష్పార్చన

బొడ్రాయిబజార్, డిసెంబర్ 24 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సోమవారం లక్ష పుష్పార్చన కార్యక్రమం జరుగనున్నది. లక్ష పుష్పార్చనను నిర్వహించేందుకు కర్ణాటక హల్దిపూర్ వైశ్య గురు మఠాధిపతి వామనాశ్రమ మహాస్వామిజీ ఆదివారం వైశ్య గురు సేవా సమితి తెలంగాణ రాష్ట్ర కోశాధికారి ఈగ దయాకర్‌గుప్త నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు, భక్తులు పూర్ణకుంభంతో స్వామిజీకి స్వాగతం పలికారు. ఆర్యవైశ్యుల ఐక్యత, అభివృద్ధితో పాటు ప్రపంచ శాంతి కోరుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 102 వాసవి కన్యకా పరమేశ్వరి మాత దేవాలయాల్లో కోటి పుష్పార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దయాకర్ గుప్త తెలిపారు. అందులో భాగంగా సోమవారం సాయంత్రం 6గంటలకు జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వాసవి మాత దేవాలయ కమిటీ అధ్యక్షుడు శింగిరి కొండ సురేందర్, ప్రధాన కార్యదర్శి ఈగా వెంకటేశ్వర్లు, కోశాధికారి పోలా రాధాకృష్ణ, ఆర్యవైశ్య ప్రముఖులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, గోపారపు రాజు, మిర్యాల శివకుమార్, బొల్లం సురేశ్, పాల్గొన్నారు.

మానవాళికి మార్గదర్శి భగవద్గీత

- బ్రహ్మశ్రీ బంగారయ్యశర్మ

కంఠస్థ పోటీల్లో విజేతలైన విద్యార్థులతో నిర్వాహకులు, బ్రహ్మర్షి బంగారయ్యశర్మ

బొడ్రాయిబజార్, డిసెంబర్ 24 : సమస్త మానవాళికి దిశా దర్శనం చేసే మహోన్నత గ్రంథం భగవద్గీత అని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త బ్రహ్మశ్రీ పసర్లపాటి బంగారయ్యశర్మ అన్నారు. దేవాలయాల ధార్మిక సంస్థల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక రవి మహల్‌లో ఏర్పాటు చేసిన సామూహిక భగవద్గీతా పారాయణం, సహస్ర గళ గీతార్చన కార్యక్రమంలో ఆయన ప్రవచించారు. అనంతరం భగవద్గీత కంఠస్థ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్, ఐక్య వేదిక కన్వీనర్ నాగవెల్లి ప్రభాకర్, కో-కన్వీనర్ పర్వతం శ్రీధర్, గట్ల సోమయ్య, దశరథ రవిచంద్ర, రాచర్ల వెంకటేశ్వర్‌రావు, కర్నాటి రవి, నాగలక్ష్మి, ప్రేమలత, దేవిక, విజయ్‌కృష్ణ, దినేశ్, చింతా వెంకన్న పాల్గొన్నారు.

కవి పోతుగంటికి గౌతమి మిత్ర పురస్కారం

గౌతమిమిత్ర పురస్కారం అందుకుంటున్న వీరాచారి

బొడ్రాయిబజార్, డిసెంబర్ 24 : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన కవి, రచయిత డాక్టర్ పోతుగంటి వీరాచారిని గౌతమి మిత్ర పురస్కారం వరించింది. సాహిత్య, సామాజిక రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను ఆర్యని సకల కళా వేదిక, గౌతమేశ్వర సాహితీ కళా సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్‌లో అమర కిరణం పుస్కకావిష్కరణ సభలో వీరాచారికి గౌతమిమిత్ర-2023 పురస్కారాన్ని అందజేశారు.

కోదాడ కళాకారులకు స్ఫూర్తి శిఖరం అవార్డులు

ప్రశంసాపత్రం అందుకుంటున్న లఘు చిత్ర నిర్మాత తిరుప్

కోదాడటౌన్, డిసెంబర్ 24 : కోదాడ కళాకారులు లఘు చిత్ర నిర్మాత తిరుప్, రచయిత సరికొండ నరసింహరాజుకు స్ఫూర్తి శిఖరం అవార్డులు వరించాయి. కరీంనగర్‌లోని ఫిలీం భవన్‌లో ఆర్యానీ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వీరికి జాతీయ స్థాయి రచయితల సంఘం అధ్యక్షుడు వైరాగ్యం ప్రభాకర్, ఆర్యానీ సంస్థ చైర్మన్ దూడపాక శ్రీధర్, ప్రముఖ గాయకులు సుబ్రమణ్య దీక్షితులు అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు.

సూర్య దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

సూర్య దేవాలయంలో మహా సౌర హోమం

అర్వపల్లి, డిసెంబర్ 24 : మండలంలోని తిమ్మాపురం అఖండ జ్యోతి స్వరూప సూర్యనారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున ఉషా పద్మిని ఛాయా సమేత సూర్య నారాయణస్వామికి అలంకరణ చేశారు.

మధ్యాహ్నం యజ్ఞశాలలో మహా సౌర హోమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై క్షేత్ర ఆవరణలో రామకోటి స్థూపాలను దర్శించుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.